క్లుప్తంగా

రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

చిట్యాల : రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం చిట్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, రైతు సంఘం మండల అధ్యక్షుడు లడే రాములు, నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, అక్కనెపల్లి నాగయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, సురేష్, రమేష్, నర్సింహ, శ్రవణ్, రాములు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీదేవిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని రామాలయంలో కన్మంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండు వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓరుగంటి రాములు, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, దాసోజు యాదగిరాచారి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఇద్దరు మృతి

మునుగోడు : గుండెపోటుతో మునుగోడు మండలంలో మంగళవారం ఇద్దరు మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చల్మెడ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు వేమిరెడ్డి భాస్కర్‌రెడ్డి (45) గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. అదేవిధంగా మునుగోడు మండల కేంద్రానికి చెందిన తాపీ మేస్త్రి ఏర్పుల సురేష్ (30) తెల్లవారుజామున గుండెపోటుకు గురి కాగా చికిత్స నిమిత్తం నల్లగొండ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడు. సురేష్‌కు భార్య ఉంది.

సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత



మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : మండల కేంద్రానికి చెందిన అవ్వారి రాజులుకు మంజూరైన రూ.1.5 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రాన్ని నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, నాయకులు ఎ.లక్ష్మారెడ్డి, పెరిక ప్రభాకర్, సంపత్ మాజీ చైర్మన్ చల్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కనగల్ : మండల పరిధిలోని రేగట్టె గ్రామంలో మంగళవారం చందూరు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు బీపీ, షుగర్, ఈసీజీ వంటి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివాజీ ఎండాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, వడదెబ్బ వంటి వాటిపై అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ కదారి కృష్ణయ్య, ఎంపీటీసీ పాలకూరి పుష్పవెంకటేశం, హాస్పిటల్ కోఆర్డినేటర్ వెంకన్న, కార్యదర్శి గీత, గ్రామస్తులు ఎర్రోల్ల సురేష్, జనగాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

మర్రిగూడ : బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపన కోసం డీఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ చేస్తున్న 10వేల కి.మీ స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావంగా మండల కేంద్రంలో మంగళవారం డీఎస్పీ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. అంతకుముందు జ్యోతిరావ్ పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు గిరి, లపంగి వినోద్, రాజు, లక్ష్మణ్, రామలింగం, వంశీ, శివ, నర్సింహ, గిరి, వెంకటేష్, గణేశ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఏఐటీయూసీ సమావేశం

నల్లగొండ టౌన్ : ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 13న గురువారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు హాజరవుతారని తెలిపారు.

ఘనంగా పూలే జయంతి వేడుకలు



నల్లగొండలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జెడ్పీ చైర్మన్ బండా, ఎమ్మెల్యే కంచర్ల



నకిరేకల్ : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, తదితరులు

నల్లగొండ టౌన్ : విద్యా వ్యాప్తికి కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా స్థానిక గడియారం సెంటర్‌లోని పూలే విగ్రహానికి కలెక్టర్, ఎస్పీ ఇతర సంఘాల నాయకులతో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు గౌరవం దక్కాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు. కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహనీయులు జయంతి ఉత్సవాల్లో ప్రజలను ఎక్కువ సంఖ్యలో భాగస్వాములను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు కొండూరు సత్యనారాయణ, చక్రహరి రామరాజు, బొర్ర సుధాకర్, నేతి రఘుపతి, కంది సూర్యనారాయణ, వైద్యుల సత్యనారాయణ, కత్తుల జగన్, చీర పంకయాదవ్, కత్తుల షణ్ముఖకుమార్, దుడుకు లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, ప్రభావతి, నకిరేకంటి కాశయ్యగౌడ్, శంకర్‌ముదిరాజ్, గండిచెరువు వెంకన్నపాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో...

నల్లగొండ : మహాత్మా జ్యోతిరావ్ పూలే 197వ జయంతిని పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి క్లాక్ టవర్ సెంటర్‌లోని పూలే విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డీవీఎస్ ఫణికుమార్, కాలం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ) : పూలే 197వ జయంతి వేడుకలను నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, అధ్యాపకులు నాగుల వేణు, యాదగిరిరెడ్డి, యాదగిరి, దుర్గాప్రసాద్, గంజి భాగ్యలక్ష్మి, సీతారామ్‌రాథోడ్, కదారి మల్లేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి రఘుపతి, సెక్రటరీ జె.రవి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఆదిరెడ్డి, ప్రమీల, కొండ శ్రీనివాస్, శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, లాలయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో..

నల్లగొండ జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, కట్ట నాగయ్య, పాఠకులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : కుల వ్యవస్థ నిర్మూలను కృషి చేసిన గొప్ప సామాజికవేత్త జ్యోతిరావ్ పూలే అని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి కొనియాడారు. స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో పూలే చిత్రపటానికి సుధాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. తుమ్మల వీరారెడ్డి, బండా శ్రీశైలం, చినపాక లక్ష్మీనారాయణ, ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, పుష్పలత, కొండా వెంకన్న, సైదాచారి, సత్యనారాయణ, రవీందర్, శ్రీనివాస్, యాదయ్య, రాములు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

నల్లగొండ టూటౌన్ : పెద్ద గడియారం సెంటర్‌లో పూలే విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా బీజేపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, కంకణాల నాగిరెడ్డి, రావిరాల వెంకటేశ్వర్లు, చర్లపల్లి గణేశ్, కొండా భవానీప్రసాద్, యాదగిరాచారి, బోగరి అనిల్‌కుమార్, సిద్ధు, గడ్డం మహేష్, రావెళ్ల కాశమ్మ, నీరజ, ప్రసన్న, హైమావతి పాల్గొన్నారు.

కనగల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, ఎంపీటీసీ నామ కౌసల్యానాగేష్, ఏపీఓ సుధాకర్, సిబ్బంది జాకీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పూలే జయంతిని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ బీ ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, దైద రవీందర్, కేవీపీఎస్, బీసీ సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా పూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు. పూజర్ల శంభయ్య, యానాల లింగారెడ్డి యాసారపు వెంకన్న, నకిరేకంటి నరేందర్, వీరార్జున్‌రెడ్డి, కొండయ్య, లక్ష్మీనారాయణ, కొండ వెంకన్న, ఉగ్గిడి శ్రీనివాస్, గునగంటి రాజుగౌడ్, పుల్లయ్య, కొత్తపల్లి సైదులు, అలుగుబెల్లి మహిందర్‌రెడ్డి, కౌన్సిలర్లు గాజుల సుకన్య, దైద స్వప్న, నాయకులు యూసఫ్, చింతల శ్రీను, ఉపేందర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాళ ప్రమీల, రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు వంటిపాక కృష్ణ పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: పూలే జయంతిని చిట్యాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే విగ్రహానికి రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పూలే విగ్రహానికి డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పూలే విగ్రహానికి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను పూలమాల వేసి నివాళులర్పించారు. నోముల పురుషోత్తం, పాల కృష్ణ, జిట్ట చిన్నస్వామి, జిట్ట శేఖర్, అంజయ్, వంశీ, శంకర్, లక్ష్మయ్య, సీపీఎం నాయకులు నారబోయిన శ్రీనివాసులు, రాములు, ఐతరాజు నర్సింహ, శీలా రాజయ్య, బీజేపీ నాయకులు గంజి గోవర్ధన్, మాస శ్రీనివాస్, మహాలింగం, జిట్ట కృష్ణ పాల్గొన్నారు.

కట్టంగూర్ : మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని మండలకేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలతోపాటు మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, ఎంపీడీఓ పి.సునిత, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీఓ అథర్‌ఫర్వేజ్, సూపరింటెండెంట్ చలపతి, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం వినోద, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : పూలే జయంతిని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతోపాటు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బొల్లెపల్లి స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : పూలే జయంతిని మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ పులి సైదులు, ఎంపీడీఓ యాదగిరి, సర్పంచ్‌లు దూదిమెట్ల ప్రవంతి, గోసుల భద్రాచలం, బింగి కొండయ్య, బద్దం వరలక్ష్మిరాం రెడ్డి, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, మేకల రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సత్తయ్య, మాజీ సర్పంచ స్వామి, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహ, వేముల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చండూరులో...

చండూరు : మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని చండూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి ఎంపీపీ పల్లె కళ్యాణి, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు, జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్లు, మండల పంచాయతీ అధికారి కే స్వరూపరాణి, ఏపీఓ శ్రీనివాస్, ఏపీఎం పుల్లయ్య పాల్గొన్నారు

గట్టుప్పల మండల కేంద్రంలో..

గట్టుప్పల మండల కేంద్రంలో పూలే చిత్రపటానికి తహసీల్దారు వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఇడెం రోజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, పగిళ్ల శంకర్, రాపోలు సత్తయ్య, భీమగాని మల్లేశం, రాఘవేంద్ర, ఆది, శ్రీరాములు, సత్తయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ నారబోయిన స్వరూపారాణిరవి, ఎంపీపీ కర్నాటి స్వామి, తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ జానయ్య, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, బూడిద లింగయ్య యాదవ్, జాల వెంకన్నయాదవ్, దర్శనం వేణు, పందుల భాస్కర్, మాదగోని రాజేష్, రాజు, అశోక్ పాల్గొన్నారు.

మర్రిగూడలో...

మర్రిగూడ : మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతోపాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, సూపరింటెండెంట్ యాకుబ్‌అలీ, మాలమహానాడు మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య, మాజీ ఎంపీటీసీ బాలయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్య, అల్వాల్‌రెడ్డి, వీరమళ్ల యాదయ్య, గణేశ్, మల్లేష్‌గౌడ్, పాండు, మధు, లింగస్వామి, మహేష్, ప్రభాకర్, పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయంలో నివాళులర్పిస్తున్న రేగట్టె



పూలమాల వేస్తున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



బీజేపీ జిల్లా కార్యాలయంలో ..



చిట్యాల : పూలమాల వేస్తున్న పోకల దేవదాసు



కనగల్ ఎంపీడీఓ కార్యాలయంలో..



కట్టంగూర్ : పూలమాల వేస్తున్న ఎంపీపీ



చండూరు మండల పరిషత్ కార్యాలయంలో..



మునుగోడు : నివాళులర్పిస్తున్న నాయకులు



గట్టుప్పల మండల కేంద్రంలో..



మర్రిగూడలో..



శాలిగౌరారం ఎంపీడీఓ కార్యాలయంలో..



నార్కట్‌పల్లిలో..

ఆర్థికసాయం అందజేత

మునుగోడు : మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన నిరుపేద కాయిత వెంకన్న (45) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవిముదిరాజ్ సందర్శించి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ.10 వేలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందుల మారయ్య, ఎంపీటీసీ బొల్లూరి లింగయ్య, కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీక్, సైదులు, శంకర్, శైలజ, శ్రీను, యాదమ్మ, మల్లేషం ఉన్నారు.

రాజగోపాల్‌రెడ్డి ఆర్థికసాయం..

కాయిత వెంకన్న కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించగా, మరో రూ.10 వేలు అదేగ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు దోటి నారాయణ కలిపి మొత్తం రూ. 20 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంభంపాటి వెంకటయ్య, బీజేపీ నాయకులు దోటి శ్రీను, వరంగంటి కృష్ణ, పందుల అంజయ్య, సైదులు, ముత్తయ్య, పందుల గోపాల్, రాములు, శంకరయ్య, శివ, మునుగోటి యామిని పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం



కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

చిట్యాల : మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలో కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య ప్రారంభించారు. చిట్యాల పీహెచ్‌సీ వైద్యాధికారి కిరణ్‌కుమార్, కంటి వెలుగు వైద్యాధికారి ప్రియాంక, ఉప సర్పంచ్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

కట్టంగూర్ : ఈ నెల 3న మొదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని రెండు పరీక్ష కేంద్రాల్లో 363 మంది విద్యార్థులకు గాను 361 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన అనంతరం విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హాస్టల్ విద్యార్థులు తమ వస్తు సామగ్రిని సర్దుకుని ఆనందోత్సాహాల మధ్య స్వగృహాలకు వెళ్లారు.

నల్లగొండ వాసికి డాక్టరేట్



కె. ప్రవీణ్‌కుమార్

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణానికి చెందిన కదారి ప్రవీణ్‌కుమార్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.ఈ.ఎస్.ఎలిజబెత్ పర్యవేక్షణలో సెకండరీ విద్యార్థుల విద్యాసాధన పైన భావోద్వేగ మేధస్సు, స్వీయ సమర్థత మరియు విద్యార్థి ఒత్తిడి యొక్క ప్రభావం అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు ప్రవీణ్‌కుమార్‌కు డాక్టరేట్ దక్కింది.

నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే కార్యాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 15 గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

సమస్యలపై చర్చించకుండానే ముగిసిన సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కొలను సునిత

చిట్యాల : సమస్యల పరిష్కారం కోసం మూడు నెలలకోమారు జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలను అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇందుకు ఉదాహరణ మంగళవారం చిట్యాల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కొలను సునిత అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం. సర్వసభ్య సమావేశం ప్రారంభమైన గంటలోనే ముగించారు. సమావేశానికి వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు రిజిస్టర్‌లో సంతకాలు చేసి ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. మండలంలోని 12 మంది ఎంపీటీసీ సభ్యులకుగాను ఎంపీపీ కొలను సునిత, వైస్ ఎంపీపీ మర్ల అలివేలుతోపాటు మరో ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు (మొత్తంగా ఏడుగురు సభ్యులు) మాత్రమే హాజరయ్యారు. ఇక మండలంలోని 18 గ్రామాల సర్పంచ్‌లకుగాను ఐదుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరయ్యారు. అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను వినిపించి వెళ్లారు. కాగా సభలో ఎలాంటి అంశాలు చర్చకు రాకపోగా ఎలాంటి తీర్మానాలు కూడా చేయలేదు. తూతూమంత్రంగా సాగిన ఈ సమావేశంలో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, ఎంపీడీఓ బి.లాజర్, డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

శాలిగౌరారం : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీకి రక్షణ తొలగించడాన్ని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ సంపదను బీజేపీ ప్రభుత్వం అదానీ, అంబానీలకు దోచిపెట్టడాన్ని రాహుల్‌గాంధీ ప్రశ్నించడంతో ఆయనపై బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. రాహుల్‌గాంధీకి ఎలాంటి హాని జరిగినా బీజేపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిలా ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేశ్, అన్నెబోయిన సుధాకర్, నరేశ్, సతీష్, మల్లేష్, రమేశ్, వినయ్, శ్రీకాంత్, శ్రీను, శంకర్, జానీ, నాగరాజు, అంజి,నరేశ్, గణేశ్ పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్‌పై శిక్షణ

చండూరు : పల్లెల్లో పచ్చదనం, పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీపీ పల్లె కళ్యాణి అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మంగళవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.యాకూబ్‌నాయక్, జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కోఆర్డినేటర్లు ప్రభాకర్‌రెడ్డి, శంకర్‌బాబు, మోహినుద్దీన్, చారీ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

శాలిగౌరారం : మండలంలోని వంగమర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యురాలు శ్వేతారాజు మంగళవారం వైస్ ఎంపీపీ కందుల అనితారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్ సమక్షంలో హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆమెకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు.



ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వార్డు మెంబర్ శ్వేత

బీఆర్ఎస్ పాలనకు చెక్ పెట్టాలి



నకిరేకల్‌లో లోగో ఆవిష్కరిస్తున్న కొమ్ము శోభ

నకిరేకల్ : నిరుద్యోగులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్ము శోభ అన్నారు. తెలంగాణ విద్యార్థుల హక్కుల కోసం వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో రూపొందించిన టీ సేవ్ లోగోను నకిరేకల్‌లో మంగళవారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుండు కరుణాకర్‌గౌడ్, ఏర్పుల వీరేందర్, మంద మనోజ్ పాల్గొన్నారు.

చిట్యాల : విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యల సాధనకు వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు ఏర్పా టు చేసిన టీ సేవ్(తెలంగాణ స్టూడెంట్స్ యాక్షన్ ఫర్ వెకెన్సీ అండ్ ఎంప్లాయ్‌మెంట్) లోగోను చిట్యాలలో మంగళవారం వైఎస్సార్‌టీపీ నకిరేకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పోకల అశోక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, రామన్నపేట, కట్టంగూర్ మండలాల అధ్యక్షులు పల్లె రాజేందర్‌గౌడ్, మెడబోయిన వెంకటేశ్వర్‌యాదవ్, పి.సురేష్‌కుమార్, నాయకులు సాగర్, గణేష్, లక్ష్మి పాల్గొన్నారు.

హరితహారంపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

సాక్షి ఎఫెక్ట్..



బంగారిగడ్డ గ్రామంలో మొక్కకు నీళ్లు పోస్తున్న ఎంపీడీఓ యాకూబ్‌నాయక్

చండూరు(గట్టుప్పల) : హరితహారంలో భాగంగా రోడ్ల వెంట నాటిన మొక్కలను నీరు పోయకుండా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హరితహారంలో నాటిన మొక్కలకు నీరు పోయకపోవడంతో ఎండిపోతుండడంపై మంగళవారం సాక్షిలో ఎండిపోతున్న హరితహారం మొక్కలు అనే వార్త ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీఓ పంచాయతీ కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేసి సూచనలు చేశారు. వెంటనే అన్ని గ్రామ పంచాయతీల్లో ట్యాంకర్ల ద్వారా చెట్లకు నీరు పోయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హరితహారంపై నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.